**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 27.03.2022

## కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే మందుల ధరలు పెంపు
## కేంద్రం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి

850 రకాల మందుల రేట్లను భారీగా పెంచుకోవడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం మందుల తయారీ కంపెనీలకు అనుమతి ఇచ్చింది. పేద, మధ్య తరగతి ప్రజలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టడమే ఇది. తక్షణమే మందుల ధర పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

రోగులు వాడే మందులపై 2019లో 2 శాతం, 2020లో 0.5శాతం మాత్రమే ధరలు పెంచుకోవడానికి అవకాశమిచ్చిన కేంద్రం ఏప్రిల్ 1 నుండి మామూలు జ్వరానికి వాడే మందు బిల్లలతో పాటు, బీపీ, షుగర్, గుండెజబ్బులు తదితర అత్యవసరానికి వాడే మందులతో పాటు, 850 రకాల మందులపై 11శాతం రేట్లు పెంచుకోవడానికి ఆయా కార్పొరేట్ కంపెనీలకు అనుమతినిచ్చింది. ఇది సరైందికాదు. ఇప్పటికే పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం అందని ద్రాక్షలా ఉన్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నూనెలు, విద్యుత్ బిల్లులతో పాటు, నిత్యావసరాల ధరలను భారీగా పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీనికి తోడు ప్రస్తుతం మందుల ధరలు కూడా పెంచడం ప్రజలపై మరింత భారం వేయడమే. కరోనా సంక్షోభ సమయంలో కూడా ప్రజలు, ప్రభుత్వాల ఆదాయం పడిపోయినప్పటికీ కార్పొరేట్ మందుల కంపెనీలు, ఆసుపత్రుల యజమానులు మాత్రం కుబేరులయ్యారు.

కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బీపీ, షుగర్, గుండెజబ్బులు తదితర మందులు రెగ్యులర్‌గా వాడే పేదలు వైద్యానికి దూరమవుతారు. తక్షణమే మందుల ధరల పెంపుపై తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని, ప్రజలకు మందుల ధరలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి